ప్రజాశక్తి

ఆదివారం 21 ఏప్రిల్ 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

'కె.జి.ఎఫ్' ను ఓడించండి..!

- మిమ్మల్ని నమ్మే 'సోమిరెడ్డి'కి టికెట్ ఇచ్చా
- 'సర్వేపల్లి'లో చరిత్ర తిరగ రాయండి
- పొదలకూరు సభలో చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఫీడ్స్ 'కెజిఎఫ్' అరాచకాలు, ఆగడాలు, దోపిడీలు ఎక్కువయ్యాయని, ఓడించాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సర్వేపల్లి నియోజక వర్గంలోని పొదలకూరులో 'ప్రజాగళం' సభ శనివారం నిర్వహించారు. గూడూరు సభ మగించుకొని పొదలకూరులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో దిగారు. సర్వేపల్లి నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున వైసిపి నేతలు చంద్రబాబు సమక్షం లో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజయానికి అందరూ కష్టపడి పనిచేయాలని నేతలకు పిలుపునిచ్చారు. సర్వేలంతా సోమిరెడ్డికి అనుకూలంగా ఉన్నాయని ప్రతి కార్యకర్త కష్టపడాలన్నారు. అనంతరం పొదలకూరు సెంటర్‌లో జరిగిన ప్రజా గళం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడారు. జిల్లాలో ప్రజలంతా టిడిపి వైపు ఉన్నారన్నారు. సర్వేపల్లి నియోజవర్గంలో చంద్రమోహన్‌రెడ్డి నాలుగు సార్లు ఓడిపోయినా సర్వేపల్లిని వదలలేదని, ప్రజలకు సేవ చేస్తున్నా ర న్నారు. డబ్బులు లేవని, పోరాటాలు చేసి, పార్టీని నిలబెట్టిన వ్యక్తి సోమి రెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తికి మళ్లీ టికెట్ ఇచ్చా నని సర్వేపల్లి ప్రజలు ఆయనను

పొదలకూరులో జరిగిన సభలో మాట్లాడుతోన్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

సభకు హాజరైన జనం

ఆదరించాలన్నారు. మిమ్మల్ని నమ్మే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ఇక్కడ నిలబెట్టానన్నారు. మరోచోటుకు వెళ్లమని చెప్పినా సర్వేపల్లి అంటూ ప్రాధేయపడ్డారన్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి కెజిఎఫ్ తరహా పాలన చేస్తున్నా రన్నారు. సహజనరులు దోచుకుంటున్నారని, అక్రమ మద్యం, కోర్టులో దొంగతనం, దౌర్జన్యాలు, అక్రమాలు ఎక్కువయ్యాయన్నారు. తాము అదికారంలో వచ్చిన వెంటనే లెక్కలు తేల్చుతానన్నారు. సోమి రెడ్డిని గెలిపించి సర్వేపల్లి ప్రజలు చరిత్రను తిరగరాయాలని పిలుపునిచ్చారు.

తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రస్తుతం అమలు జరుగుతోన్న సంక్షేమాలను రెట్టింపు చేసి అమలు చేస్తానన్నారు. రాష్ట్రాన్ని జగన్ అన్ని రంగాల్లో వెనక్కి నెట్టారని, తాను అధికారంలో వచ్చిన తరువాత సంపద సృష్టించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను సమపాళ్లలో అమలు చేస్తానన్నారు. రాష్ట్రంలోని వలంటీర్లు ఎవరూ రాజీనామా చేయొద్దని తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రస్తుతం ఇస్తున్న రూ.5 వేల గౌరవవేతనాన్ని రూ.10వేలు పెంచుతానన్నారు. పింఛన్లు నాలుగు వేలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో నిలిచిపోయిన అన్ని ప్రాజెక్టులను గాడి లో పెట్టడానికి కృషిచేస్తానన్నారు. సహజవనరు లను దోచుకొని కోట్లు సంపాందిచారన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటుకు .

2లో

ఎన్నికల ప్రచారంపై ప్రత్యేక దృష్టిసారించండి..!

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం. హరినారాయణన్

ప్రజాశక్తి -నెల్లూరు :2024 సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్లు మొదలైన నేపథ్యంలో ఎన్నికల ర్యాలీలు, ప్రచారాలపై ప్రత్యేక దష్టి పెట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటికల్ సర్వైవల్ బందాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అభ్యర్థుల నామినేషన్ల సమయాలను తెలుసుకుని ర్యాలీలను వీడియోగ్రఫీ తీయాలని, వ్యయాలను అభ్యర్థుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఎక్సైజ్, జీఎస్టీ, పోలీస్ డిపార్ట్మెంట్లు సమన్వయంతో పనిచేసి మద్యం నిల్వలు, ఉచితాలను, నగదు బదిలీలు గుర్తించి సీజ్

2లో

పోలీస్‌స్టేషన్లలో ఎస్‌పి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పట్టణ పోలీస్టేషన్లను, రైల్వే స్టేషన్, పోలింగ్ కేంద్రాలను ఎస్ పి కె ఆరీఫ్ హాఫీజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం చిన్నబజార్, నవాబ్ పేట, బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ లను, నెల్లూరు రైల్వే స్టేషన్, ఆర్ ఎస్ ఆర్ స్కూల్ వద్దనున్న పోలింగ్ కేంద్రాలలో తనిఖీలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీస్టేషన్ల పరిధులు, భౌగోళిక స్థితిగతులు క్రిటికల్ పోలింగు స్టేషన్లు, తాజా పరిస్థితులు,

మాట్లాడుతున్న ఎస్‌పి ఆరిఫ్

తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేర నియంత్రణకు నగరాన్ని 3 సెక్టార్లు గా విభజించి నిర్వహిస్తున్న గస్తీని

2లో

9 నామినేషన్లు దాఖలు

8లో

మాజీ ఎంపి 'మేకపాటి'పై ఫిర్యాదు

8లో

పలుచోట్ల చంద్రబాబు జన్మదిన వేడుకలు

8లో

ఆదరించండి.. అభివృద్ధి చేస్తాం : బుర్రా

ప్రచారం చేస్తున్న బుర్రా మధుసూదన్ యాదవ్

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజ కవర్గం తనకు తల్లి లాంటిది అని, కందుకూరు పట్టణంలో మా అమ్మమ్మ ఇంటిలో నేను పుట్టి పెరిగి ఇక్కడే చదువుకున్నాని.. తనను ఎన్నికల్లో ఆదరిం చాలని కందుకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ పేర్కొ న్నారు. ఖాజీ పాలెం 16వ వార్డులో జరిగిన డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఓట ర్లను ఆయన అభ్యర్థించారు. జగనన్న ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ఏ ముఖ్యమంత్రి ప్రవేవపెట్టలేదన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ రఫీ, సచివాలయం కన్వీనర్ షేక్ మహబూబ్ బాషా, షేక్ సాహులు, షేక్ వలీ, షేక్ బాబు, షేక్ రబ్బాని, షేక్ తాహీరు, షేక్ బాజీ, షేక్ నాయబ్, షేక్ షాజహాన్, షేక్ ఇమ్రాన్, శేఖర్ రహీం, ఎస్ కే సాహిబ్, ఎస్కే అబ్దుల్లా ఉన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని లింగసముద్రంలోని మెయిన్ బజార్లో శనివారం టిడిపి నాయకులు ఆ పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తరఫున ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కందుకూరు టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు పార్లమెంట్ కూటమి టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ఆరు గ్యారంటీల గురించి వివరించారు. మాజీ ఎంపీపీ పూరిమిట్ల బాల కోటయ్య,మండల తెలుగు యువత అధ్యక్షులు ఆడపా రంగయ్య,టిడిపి నాయకులు చిరుతోటి బాలకోటయ్య, జంపాల శివ,చేంబేటి మాల్యాద్రి ఉన్నారు.

లింగసముద్రంలో ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

ఎసిబి వలలో తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్

లంచం తీసుకుంటుండగా పట్టుపడ్డ వైనం

ప్రజాశక్తి -నెల్లూరు :జిల్లా లీగల్ మెట్రాలజీ (తూనికలు, కొలతలు) శాఖలో ఓ ఇన్‌స్పెక్టర్ మామూళ్లు తీసుకుంటుండగా ఎసిబి అధికారులకు పట్టుకున్నారు .వెంకటసాయి వేయింగ్ సర్వీస్ యజమాని మద్దిశెట్టి వెంకటపతిని ఇన్‌స్పెక్టర్ సాయి శ్రీకర్ లంచం డిమాండ్ చేశాడు. దీంతో వెంకటపతి ఎసిబి అది .కారులను ఆశ్రయించారు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం నెల్లూరు టెక్కేవి ఎట్టలోని లీగల్ మెట్రాలజీ జిల్లా కార్యాల యంలో రూ. 38వే మామూళ్లు తీసుకుంటుండగా ఇన్‌స్పెక్టర్ సాయి శ్రీకర్‌ను ఎసిబి అధికారులు వలపన్ని పట్టుకున్నారు. సదరు ఉద్యోగిని అదుపులోకి తీసుకుని విచారించారు. పలు ఫైళ్లను ఎసిబి అధికారులు తనిఖీ చేసి స్వాధీనం చేసుకున్నారు. సిబ్బందిని విచారించారు. ఈ దాడుల్లో ఎసిబి డిఎస్‌పి శిరీష, సిఐలు శ్రీనివాసులు, ఆంజనేయరెడ్డి, విజయ కుమార్ సిబ్బంది ఉన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

కావలిలో..

ప్రజాశక్తి-కావలి

ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి మంచి మనసున్న వ్యక్తి అని వైసిపి పథకాలు తమను ఆకర్షించి పార్టీలో చేరామని టిడిపి సీనియర్ నాయకులు మైనంపాటి జగదీష్, నరేంద్రలు తెలిపారు. శనివారం స్థానిక ఎంఎల్ఎ రామిరెడ్డి నివాసంలో వైసిపి నేత వేముల చెన్నకేశవనాయుడు ఆధ్వర్యంలో 11వ వార్డు నుంచి, 29వ వార్డులో నుంచి 180 కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మైనంపాటి జగదీష్, నరేంద్ర మాట్లాడుతూ తాము సుమారు 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో ఉన్నామని పార్టీ తరపున కౌన్సిలర్లుగా పోటీ చేశామన్నారు. అయితే టిడిపిలో కొత్తగా వచ్చిన అభ్యర్థి ప్రవర్తన సరిగ్గా లేక పోవడంతో వైసిపిలోకి రావడం జరిగిందన్నారు. అయితేకొత్తగా ఉండడంతో ఒక తప్పటడుగు వేసి, ఇండిపెండెంట్ దగ్గర చేరడం జరిగిందన్నారు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తమను ఆకర్షించాయన్నారు. ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి మంచి మనసున్న వ్యక్తి, ఆయనతో ఉండాలని ఆయన గెలిపించుకుంటే మనకి భవిష్యత్తు ఉంటుందని తప్పు తెలుసుకొని వేముల చెన్నకేశవ నాయుడు పిలుపుమేరకు నేడు మళ్లీ వైసిపిలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇకనుంచి తనవంతుగా పార్టీ బలోపేతానికి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గెలుపునకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని వారు తెలిపారు. తమ వార్డులలో ఎంఎల్ఎకు భారీ మెజార్టీ తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, వేముల చెన్నకేశవుల నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, చేవూరు కిరణ్, షాహుల్, పరుసు మాల్యాద్రి, అన్నపూర్ణ శీను, ద్రోణాదుల వెంకట్రావు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : పామూరు రోడ్డులోని వైసిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఓలేటివారిపాలెం మండలం సింగమనేనిపాలెం నుంచి మండల స్థాయి నేతలు టిడిపికి రాజీనామా చేసి శనివారం వైసిపిలో అభ్యర్థి బుర్రా మధు సూదన్ యాదవ సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ముఖ్య నాయకులు కట్టా చిన మాల కొండయ్య,ఎండ్లూరి అగస్టీను,గౌడపేరు శ్రీను, గౌడ పేరు రవి గౌడ పేరు చిన్నయ్య ఎండ్లూరి సాంసన్, ఎండ్లూరి వినోదు, ఎండ్లూరి డేవిడ్ తది తరులు ఉన్నారు. బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సమచిత స్థానం కల్పిస్తామన్నారు.

వైసిపిలోకి ఆహ్వానిస్తున్న బుర్రా మధుసూదన్ యాదవ్

మాట్లాడుతున్న నాయకులు

వెంకయ్యకు మద్దతు

ప్రజాశక్తి -నెల్లూరు : కోవూరు నియోజకవర్గం శాసన సభ ఎన్నికలల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేయబోతున్న కొండా వెంకయ్యకు మద్దతు ఇస్తున్నట్లు ఎపి ఎంఆర్‌పిఎస్ కమిటీలు, దళిత సంఘర్షణ సమితి నాయకులు తెలిపారు. శనివారం జర్నలిస్ట్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఎపి ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు యేసపోగు బాబు కష్ణయ్య మైనారిటీ నాయకులు షైక్ పఠాన్ బాషా రఫీ దళిత సంఘర్షణ సమితి నాయకులు పాలెపు తిరుపాలు పాపారావు, విద్యార్థి సంఘ నాయకులు రాము ఉదయ్ వెంకటేష్ ఉన్నారు.

'మాలకొండ' ఆదాయం రూ.7.72 లక్షలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని అయ్యవారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆల యానికి శనివారం భక్తుల నుంచి వివిధ రూపాల ద్వారా రూ 7,72049 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరీ శంకర్, నసింహ చార్యులు ప్రత్యేక పూజలు చేవారు.

ఎంఎల్‌సి 'తూమాటి' పూజలు

మాలకొండలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఎంఎల్‌సి తూమాటి మాధవరావు సతీసమేతంగా దర్శిం చుకునా్రను. ఆలయ ప్రధాన పూజారులు గౌరీ, లక్ష్మీ నరసింహచార్యులు, తూమాటి దంపతులచే స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు

ఎన్నికల ప్రచారంపై ప్రత్యేక దృష్టిసారించండి..!

మొదటి పేజీ తరువాయి

చేయాలన్నారు. ప్రచారాలపై ప్రత్యేక దష్టి పెట్టి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వివిధ వస్తువుల పంపిణీ పై దష్టి పెట్టాలన్నారు. అన్ని చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేసి ఒక మేజిస్ట్రేట్ ను నియమించాలని చెప్పారు. రాత్రివేళల్లో కూడా తనిఖీలను ముమ్మరంగా చేపట్టి సీజర్స్ ను పెంచాలన్నారు. గూడ్స్ వెహికల్స్, కంటైనర్లను, లారీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ లపై ప్రత్యేక దష్టి పెట్టాలని సూచించారు. పోలింగ్ విధులు కేటాయించబడి శిక్షణ పొందిన సిబ్బంది అందరూ విధులకు హాజరుకావాలని, లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంజన సింహ, డిఆర్ఓ లవన్న, నోడల్ అధికారులు బాపిరెడ్డి, పద్మావతి, కన్నమ నాయుడు ఉన్నారు.

పోలీస్‌స్టేషన్లలో ఎస్‌పి ఆకస్మిక తనిఖీ

మొదటి పేజీ తరువాయి

సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అధికారుల నుంచి సరైన అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

'కె.జి.ఎఫ్'ను ఓడించండి..!

మొదటి పేజీ తరువాయి

పది వేలు ఇచ్చినా ఆశ్చర్యపొకూడదన్నారు. తెలుగుదేశం పార్టీ విజయం ఎప్పుడో నిర్ణయమెయిందన్నారు.ఎక్కడకు వెళ్లినా ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. నెల్లూరు జిల్లాలో కెజిఎఫ్‌గా కాకాణి గోవర్ధన్‌రెడ్డి తయారయ్యారని, తాను అధికారంలో వచ్చిన తరువాత అందరి లెక్కలు తేల్చుతానన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మంచి గ్రాఫ్ పెరిగిందని అందరూ కష్టపడి పనిచేసి విజయం సాధించాలని కోరారు. ఎండలను సైతం లెక్క చేయకుండా ప్రజలు సభలకు వస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని కూటమి అభ్యర్థులను గెలిపించాలని, కేంద్రంతో మాట్లాడి రాష్ట్రానికి రావాల్సిన నిధులు తీసుకొస్తామని తెలిపారు. ప్రజలు వైసిపి డ్రామాల్లో పడొద్దని కేవలం 20 రోజులు సమయం మాత్రమే ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సైకిల్ ఎక్కి ఊరూరు వెళ్లి ప్రజలను కలవాలన్నారు. ఈ సభలో తిరుపతి బిజెపి అభ్యర్థి వరప్రసాద్, సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎంఎల్ఎలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, నాయకులు సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సోమిరెడ్డి శృతి , ఆనం వెంకటరమణారెడ్డి, గుటూరు కన్నబాబు, డాక్టర్ జెడ్ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

'బాబు'కు జన్మదిన వేడుకలు

నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా ఆపార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. శనివారం ఆయన పుట్టినరోజు కావడంతో హెలిప్యాడ్‌వద్ద చిన్నారులు కేక్ కట్ చేయించారు. నేతలంతా పూలబొకేలు అందజేశారు. బహిరంగ సభ వద్దకు వచ్చిన ఆయనకు సోమిరెడ్డి చంద్రమోమన్‌రెడ్డి కోడలు సోమిరెడ్డి శృతి, కుమారుడు రాజగోపాల్‌రెడ్డి భారీకేక్‌ను ఆయన చేత కట్ చేయించారు శుభాకాంక్షలు తెలిపారు

'పసుపులేటి'కి మద్దతు..

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్‌కు రోజురోజుకు మద్దతు పెరుగుతోంది. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి పసుపులేటికీ తమ మద్దతు ప్రకటిస్తున్నారు. తాజాగా వెంకటేశ్వరపురం, లక్ష్మీపురంకు చెందిన టిడిపి, వైసిపి నేతలు పసుపులేటి గూటికి చేరారు.

టిడిపికి చెందిన ఆవుల వెంకయ్య, వైసిపికి చెందిన యానాదయ్య తదితరులు పసుపులేటి సుధాకర్‌కు మద్దతు పలకగా వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గంలో స్వచ్ఛందంగా తనకు మద్దతు పలుకుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

23న 'ఇంటూరి' నామినేషన్

జనసమీకరణపై చర్చ

ప్రజాశక్తి-కందుకూరు

ఎన్‌డిఎ తరపున... జనసేన, బిజెపి బలపరిచిన టిడిపి కందుకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావు ఈనెల 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు, జనసమీకరణపై నాగేశ్వరరావు పార్టీ అధ్యక్షులు, ముఖ్య నేతలతో స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశమై శనివారం చర్చించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10 గంటలకు కందుకూరులోని పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమయ్యే ర్యాలీ.. అక్కడి నుంచి పామూరు బస్టాండ్, ఎన్‌టిఆర్ విగ్రహం, అంకమ్మగుడి, పోసాఫీస్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరుగుతుందన్నారు. ర్యాలీలో బైక్‌లు ఎక్కడ ఉపయోగించవద్దని యువతకు సూచించారు. కందుకూరు పట్టణంతోపాటు వలేటివారిపాలెం, లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు మండలాల్లోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చేలా చర్యలు తీసుకోవాలని మండల నేతలకు సూచించారు. సమావేశంలో నియోజకవర్గ బిజెపి అధ్యక్షులు ఘట్టమనేని హరిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర కమిటీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, పార్లమెంట్ కమిటీ నాయకులు గోచిపాతల మోషే, నియోజకవర్గ కమిటీ నాయకులు రెబ్బవరపు మాల్యాద్రి ఉన్నారు.

మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

టిడిపిలో పలువురు చేరిక

పజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో పెంట్రాల పంచా యతీ చీమలపెంట గ్రామానికి చెందిన ముత్తులూరి సుధాకర్, గంగినేని మధు సూదన్ రావు ఆధ్వర్యంలో నందిపాటి వసంతరావు, గుడిపూడి వెంకటేశ్వర్లు, గుడిపూడి తిరుపతయ్య కుటుంబాల వారు వైసిపిని వీడి కందుకూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు సమక్షంలో టిడిపిలో చేరారు.

బిట్రగుంట : బోగోలు మండలం అరవ పాలెంకు చెందిన ప్యాట్రిక్ ఆధ్వర్యంలో వైసిపి సానుభూతి పరులు శనివారం టిడిపిలో చేరారు. బోగోలు మండలం అరవపాలెంలో జరిగిన కార్యక్రమంలో వీరికి టిడిపి, ఎన్‌డిఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ పంచాయతీలో ప్రధాన సమస్యలు తాగు నీరు, రోడ్లు, రైల్వే గేటు సమస్య తీరుస్తానని హామీనిచ్చారు. ప్యాట్రిక్ మాట్లాడారు. టిడిపి మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సుధీర్, మండల ఎన్నికల పరిశీలకులు దగుమాటి వేణుగోపాల్ రెడ్డి, మాజీ సోమశిల ప్రాజెక్టు డైరెక్టర్ కండ్లగుంట మధుబాబు నాయుడు, లక్కాకుల మాధవరావు, బిజెపి అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, ముంతాల వెంకయ్య, బోగిరి యోహాన్, ఎం ఎ రవిబాబు, కాంట్రా రఘురాం నాయుడు, సుధాకర్ యాదవ్, అంజయ్య యాదవ్, ఆవుల సురేష్, ఎస్ ఎస్ యాదవ్, హరిబాబు, మహిళా నాయకురాలు శ్రీవాణి పాల్గొన్నారు.

ఉదయగిరి : దుత్తలూరు మండలం బండకిందపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ అంకినపల్లి రమేష్ రెడ్డితో పాటు గ్రామంలోని 100 కుటుంబాలు మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, ఉదయగిరి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో శనివారం వారు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పటివరకు వైసిపి సర్పంచ్‌గా ఉన్న రమేష్ టిడిపిలో చేరడంతో బండకిందపల్లిలో 100 కుటుంబాలు టిడిపిలో చేరాయి. మాజీ ఎంఎల్ఎ కంభంపాటి విజయరామిరెడ్డి మాట్లాడుతూ దుత్తలూరు మండలానికి ముఖ ద్వారమైన బండకిందపల్లి గ్రామస్తులందరూ టిడిపిలో చేరడం శుభ పరిణామమన్నారు. కాకర్ల సురేష్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. భూ సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని తనను గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ వెంకటరత్నం, మాదాల రామచంద్రయ్య, అంకినపల్లి విజయమ్మ, అంకినపల్లి ఓబుల్ రెడ్డి, మల్లంపాటి గురవయ్య నాయుడు, చీకుర్తి రవీందర్ బాబు, చేదర్ల మల్లికార్జున, పాములపాటి సుబ్బరాయుడు, బిజెపి నాయకులు చుండి హరి గోపాల్ రెడ్డి, మల్లంపాటి గురవయ్య నాయుడు, పులివర్తి వెంకటేశ్వర్లు, దుంపలగడ్డ రవికుమార్, మాదాల తిమ్మయ్య, పూర్ణచంద్రరావు, ఉండేల గురువారెడ్డి, అన్నపురెడ్డి వెంగళరెడ్డి, లింగాలదిన్నె నాగిరెడ్డి, చంద్రా అబ్బాయ నాయుడు, కందుకూరు వెంకటేశ్వర్లు, జయకుమార్, లెక్కల నవీన్ ఉన్నారు.

కందుకూరులో..

బిట్రగుంటలో..

ఉదయగిరిలో..

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 22వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ నుంచి పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి (బ్రదర్) ఆధ్వర్యంలో 20 మంది యువకులు స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గ అభివృద్ధిని ఆకాంక్షించి స్వచ్ఛందంగా పార్టీలో చేరేందుకు ముందుకు విచ్చేసిన యువకులను అభినందిస్తూ వారందరిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. భవిష్యత్తులో వారందరికీ అన్ని విధాల సంపూర్ణ సహాయ సహకారాలు అందించి అండగా ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర వైసీపీ జాయింట్ సెక్రటరీ వైవి రామిరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సర్వేపల్లి నియోజకవర్గంలో వైసిపి నుంచి సీనియర్ నేతలు పెద్దఎత్తున టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. శనివారం పొదలకూరులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో తీర్థం పుచ్చుకున్నారు. నేతలందరికీ ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాకాణి గోవర్ధనరెడ్డి స్వగ్రామం తోడేరు ఎంపిటిసి సెగ్మెంట్లోని అయ్యగారిపాళెం సర్పంచ్‌తోపాటు, విరువూరు సర్పంచ్ టిడిపిలో చేరారు. టీడీపీలో చేరిన వారిలో సర్వేపల్లి మాజీ ఎమ్మెల్యే ఈదూరు రామకృష్ణారెడ్డి సోదరుడు, సీనియర్ నాయకుడు ఈదూరు రామ్మోహన్ రెడ్డి, మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ మునుకూరు రవికుమార్ రెడ్డి(బాబిరెడ్డి), ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యునైటెడ్ ఫోరమ్ ప్రెసిడెంట్ దేగా రవి రాఘవేంద్ర, పొదలకూరు మండలం విరువూరు సర్పంచ్ దేగా జగన్ మోహన్, అయ్యగారిపాళెం సర్పంచ్ కండె వసంతమ్మ, కండె నరసయ్య, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కనగల్ల రఘురామ్ ముదిరాజ్, వైసీపీ విద్యార్థి విభాగ రాష్ట్ర నేత సర్వేపల్లి విశ్వరూపాచారి, ముత్తుకూరు మండలం కృష్ణపట్నం మాజీ ఎంపీటీసీ సభ్యుడు కారంచేటి ప్రసాద్ శర్మ, బుడంగుంట రామకృష్ణారెడ్డి, ఇనుకుర్తి వైసీపీ నేత నోటి శ్రీనివాసులు రెడ్డి, రావూరి శేషయ్య నాయుడు, బత్తల హరీందర్ రెడ్డి, గోపిరెడ్డి మల్లికార్జున, వెంకటాచలం మండల వైసీపీ యువనేత తాళ్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు మన్నెం రాము గౌడ్ తో పాటు వారి అనుచరులు టిడిపిలో చేరారు. పెద్ద ఎత్తున వైసిపి నుంచి టిడిపిలో నేతలు చేరడం పట్ల సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

బాబుతో నేతల భేటి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పొదలకూరు ప్రజాగళంసభకు వచ్చిన టిడిపి నేత చంద్రబాబునాయుడిని ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సభానంతరం హెలిప్యాడ్‌వద్ద కలిశారు. శుభాకాంక్షలు తెలియజేశారు. నెల్లూరు రూరల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, గుటూరు కన్నబాబు, రూప్‌కుమార్ యాదవ్, డాక్టర్ జెడ్ శివప్రసాద్‌తోపాటు ముఖ్యనేతలు కలిశారు.

CHANGE OF NAME

I, SHAIK (Old Name) , Resident at 22-2-39, Kummari Street, Big Bazar, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **SHAIK SHAJAHAN** (New Name) W/o. SHAIK MAQBUL BASHA.

స్వర్ణాల చెరువును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం



మాట్లాడుతున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ ప్రాంతంలోని 26, 27వ డివిజన్ల ప్రాంతంలో రూరల్ వైసిపి అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి టాప్‌లేని జీపుపై రోడ్‌షో నిర్వహించారు. ఆదాల సమక్షం లో పలువురు పార్టీలో చేరారు. నెల్లూరు ప్రజల చిరకాల వాంఛ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంకు ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరుగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. నెల్లూరు నగర ప్రజలు సాయం కాల సమయంలో తమ కుటుంబస భ్యులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతంగా గడిపేందుకు స్వర్ణాల చెరువును మంచి ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతంగా రూపొందిస్తామన్నారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. తన 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో తాను ఎక్కడ ప్రాతినిధ్యం వహించినా ఆ ప్రాంతాలలో అభివృద్ధి, శాంతిని మాత్రమే ఆకాంక్షించానని, ఏనాడు కూడా తాను వివాదాలు, కక్షలు, గొడవలు, అక్రమాలు, అశాంతి, వంటి అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించలేదని, ప్రజలందరు సోదర భావంతో, స్నేహపూర్వకంగా జీవించే విధంగా ప్రోత్సహించానని, ప్రజలకు అవసరమైన ప్రశాంతత సుపరిపాలన అందించానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు తెలియజేశారు ఈ మేరకు ఆయన శనివారం సాయంత్రం 26, 27వ డివిజన్లలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నగర వైసీపీ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, 27వ డివిజన్ ఇంచార్జ్ సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, 26వ డివిజన్ ఇన్చార్జులు పుల్లూరు చంద్రమౌళి, ఎస్ కే బాబు, రొంపిచర్ల సుబ్బారెడ్డి, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి (బ్రదర్) తదితర నాయకులతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నిర్వహించారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు సిటీ నియోజకవర్గం 45వ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పొంగూరు నారాయణలకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వైసీపీ ప్రభుత్వంలో ప్రత్యామ్నాయం చూపకుండా పేదల చేతికి డమ్మీ పట్టాలిచ్చి అనేకమంది ఇళ్లను కూలదోశారన్నారు. మళ్లీ వైసీపీ కనుక వస్తే కూల్చడానికి సిద్ధంగా అనేక ఇళ్లను ఇప్పటికే గుర్తించి నోటీసులు సైతం ఇచ్చి ఉన్నారన్నారు. తప్పుడు హామీలతో గద్దెనెక్కి ఇటువంటి చర్యలు చేయబట్టే ఇప్పుడు వైసీపీ పేదల ఉసురు పోసుకుంటూ రాష్ట్రంలో దిగజారిపోయిందన్నారు. ప్రజలందరి అపూర్వ ఆదరణతో రానున్నది టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వమే న్నారు. నెల్లూరు ఎంపిగా వీపీఆర్, నగర ఎమ్మెల్యేగా నారాయణలను భారీ మెజారిటీతో గెలవనున్నారని తెలిపారు. వారొస్తే పేదలకు మంచి చేస్తారే కాని వైసీపీ ప్రభుత్వం చేసినట్లు వికృత చర్యలు చేయరన్నారు. ఒకవేళ అభివృద్ధి కోసం ఎక్కడైనా పేదవాడికి ఇబ్బంది తలెత్తే పరిస్థితే కనుక వస్తే అప్పుడు అందరికీ ఆమోదయోగ్యమైన, ఆనందకరమైన ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే విధానపరమైన నిర్ణయాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఆర్ఎస్ఆర్'లో వర్క్ షాప్

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో వన్ నేషనల్ ప్రోగ్రాం ఆన్ నేషనల్ ఎడ్యుకేషనల్ ఎన్ఇపి 2020 అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ ఒబిఇవు అదికూడా అనే టైటిల్‌తో ఒక్కరోజు జాతీయ స్థాయిలో విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పులను గురించి శనివారం వర్క్‌షాప్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్‌కు రిసోర్స్ పర్సన్‌గా కెఎల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ డీన్‌గా పనిచేస్తున్న డాక్టర్ కొణిజేటి రామకృష్ణ ఈ ప్రోగ్రామ్‌లో పాల్గొని ఎన్ఇపి 2020 మీదను ఒబిఇపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో రిసోర్స్ పర్సన్ జాతీయ విద్యా విధానంలో వచ్చిన మార్పులకు 2020కి ముందు విద్యా బోధనలోని తేడాలు, ఇష్యూస్, ఛాలెంజెస్ ప్రాబ్లమ్స్ గురించి ఉదాహరణలతో వర్క్‌షాప్‌నకు హాజరైన అధ్యాపకులకు వివరణాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ ఎన్‌డి ముజాహిద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ లక్ష్మి, ఎఒ ఆర్ వి రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టిసిపెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి:కావలి పట్టణం కచ్చేరి మిట్ట నివాసి అళహరి.రామయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు అళహరి.రామక్రిష్ణ సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా బుడంగుంట గిరిజన కాలనీలో శనివారం 100 మంది పేదలకు ఎగ్ బిర్యానీ ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ అళహరి.రామక్రిష్ణ గత నాలుగేళ్లుగా సంయుక్త సేవాసంస్థ ద్వారా పేదలకు సేవలందించడమే కాకుండా వారి తల్లిదండ్రుల పేరు మీద నిరుపేదలకు భోజనం వితరణ చేస్తు ఉంటారని తెలిపారు. అళహరి.రామక్రిష్ణ, వారి పిల్లలు కరోనా సమయంలో సంయుక్త సేవాసంస్థ ద్వారా అనేక మందికి ఆకలి తీర్చిన గొప్ప మనసున్న వ్యక్తులు అని తెలిపారు. రహదారిపై వెళ్ళ న్న వలస కార్మికులకు ఆకలి, దాహన్ని తీర్చిన నేడు వారి తండ్రి రామయ్య జ్ఞాపకార్థంగా పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.



ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నగరంలోని 52వ డివిజన్ ఇసుకడొంక, తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి. ఖలీల్‌అహ్మద్ ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ, కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైసిపిని బలపరిచి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అందజేస్తున్న దృశ్యం

నిజాయతీ చాటుకున్న కోవూరు పోలీస్ సురేష్

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులోని జాతీయ రహదారిలో విధి నిర్వహణలో భాగంగా కోవూరుకు చెందిన కానిస్టేబుల్ సురేష్ మోటార్ బైక్‌పై ప్రయాణిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రోడ్డుపై సెల్‌ఫోన్ కానవచ్చింది. వెంటనే దానిని తీసుకుని కోవూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో తుమ్మలగుంటకు చెందిన భూషయ్య అనే వ్యక్తి తన సెల్ఫోన్ జాతీయ రహదారిలో పడిపోయిందని, దీని విలువ రూ.30 వేలు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన వాపోయారు. ఈ మేరకు సురేష్.. సిఐ, ఎస్ఐల సూచనల మేరకు బాధితుడు భూషయ్యకు సెల్ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా భూషయ్య.. సురేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

వెంకటేశ్వర్లునాయుడు వైసిపికి గుడ్‌బై

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆమంచర్ల గ్రామ వైసిపి కీలకనేత గనేడి వెంకటేశ్వర్లు నాయుడు (జి.వి.ఎన్) వైసిపికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనను పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని ఇస్కపల్లి గ్రామంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు గ్రామ ప్రజలకు తన మిత్రుడు విజయసాయిరెడ్డిని పరిచయం చేశారు. అదేవిధంగా రెండు పర్యాయాలు కావలి ఎంఎల్ఎగా ఉంటూ, హ్యాట్రిక్ ఎంఎల్ఏ అయ్యేందుకు పార్టీ ఎంపిక చేసిన రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని గ్రామం నుండి అత్యధిక మెజారిటీ అందించాలని కోరారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ మన ప్రాంతాలను అభివృద్ధి చేసుకొనేందుకు నేడు నలుగురుము మీ ముందుకు వచ్చామన్నారు. కార్యక్రమంలో నీలం సాయికుమార్, మునిరాజు, దర్శకుంట శేఖర్, సర్పంచ్ రంజిత్, పాడేటి డేవిడ్, కరీముల్లా, షేక్ ఖాదర్, బిట్రగుంట రమేష్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
ఆదివారం 21 ఏప్రిల్ 2024

ప్రతి పేదవాడికీ టిడ్కో ఇల్లు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

గతంలో అడగకుండానే నెల్లూరు నగరానికి ఎన్నో అభివృద్ధి పనులు చేశానని 2024లో నేనే చెబుతున్నా పెండింగ్‌లో ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడంతో పాటు, ప్రతి పేదవాడికీ టిడ్కో ఇల్లు అందిస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని... మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజలకి హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా... 48డివిజన్ మీరా మొహిద్దీన్ దర్గా నుంచి కుక్కలగుంట మహాలక్ష్మమ్మ గుడి, తదితర ప్రాంతాల్లో...సతీమణి పొంగూరు రమాదేవితో కలిసి ఆయన శనివారం మినీ ర్యాలీ నిర్వహించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి...నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ...ఏ డివిజన్‌కెళ్లినా...ప్రజలు చిరునవ్వుతో స్వాగతం చెబుతున్నారన్నారు. దానికి కారణం టీడీపీ ప్రభుత్వంలో చేసిన పనులేనన్నారు. ఈ రోడ్లు వేసింది మీరు...ఈ పార్కులు చేసింది మీరేనని ప్రజలే నాకు చెబుతుండడం నాకు సంతోషంగా ఉందన్నారు. చేసిన పనులని ప్రజలు మనసులో పెట్టుకుంటారనీ ఆదరిస్తారనే దానికి ఇదే నిదర్శనమన్నారు.టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత.. నెల్లూరు సిటీలోని అన్నీ పార్కులను ఎంతో అద్భుతంగా అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. యువత కోసం ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, పిల్లల కోసం ఆట వస్తువులు ఇలా ఎన్నో పరికరాలను అందుబాటులో ఉంచామన్నారు. ఎక్కడ ఏ బిల్డింగ్ పగుల గొడుతామా... ఎవరి లైసెన్స్ రద్దు చేద్దామా...ఇవి తప్పితే ప్రజా అవసరాలను ఈ ప్రభుత్వం కానీ...ఈ అధికారులు కానీ చూడడం లేదని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెండింగ్‌లోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడంతో పాటు... పార్కులన్నింటిని సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. అదే విధంగా నిరుపేదలందరికి నేనే పిలిచి మరీ ఇల్లు ఇస్తానని...అవసరమైతే మరో 43వేల ఇల్లు కట్టించి ఇస్తానని ప్రజలకి హామీ ఇచ్చారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ప్రాజెక్ట పూర్తి చేసి...దోమలు లేని నెల్లూరుసిటీగా చేసి చూపిస్తానన్నారు. ఈ ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపిగా పోటీ చేస్తున్నామని...మే 13న ప్రజలందరూ సైకిల్ గుర్తుకి రెండు ఓట్లు వేసి...మా ఇద్దరిని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం నారాయణ సతీమణి రమాదేవి మాట్లాడుతూ...ఏ డివిజన్‌కెళ్లినా...ప్రజలందరూ ఎంతో సంతోషంగా తమకు మద్దతుతెలుపుతున్నారన్నారు. నిజంగా వారి ఆదరణ చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత 2016లో టీడీపీ ప్రభుత్వ ఉన్నప్పుడు భారీ వర్షాలు వచ్చి ఖుద్దూస్ నగర్, మన్సూర్ నగర్ తదితర ప్రాంతాలన్నీ నీట మునిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని...ఆ సమయంలో మంత్రిగా ఉన్న నారాయణ అక్కడే ఉండి...మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఈ ప్రాంతానికి తీసుకువచ్చి 14 రోజులు నిరుపేదలతో గడిపి...ఆ వర్షపు నీరంతా పోయేలా చేశారన్నారు. ప్రజలే మాకు చెబుతుండడం నిజంగా ఆనందంగా ఉందన్నారు. 2014 నుంచి 2019 వరకు నారాయణ ఎంతో అభివృద్ధి చేశారన్నారు.

ప్రచారంలో నారాయణ దంపతులు

అభివృద్ధి-సంక్షేమం వైసిపికే సాధ్యం

ప్రజాశక్తి-మర్రిపాడు

అభివృద్ధి, సంక్షేమం అందించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే సాధ్యమని, సంక్షేమాభివృద్ధి కొనసాగేందుకు వైసిపి అభ్యర్థులందరినీ ఆశీర్వదించాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మర్రిపాడు మండలం నాగినేనిగుంట, బాట సింగనపల్లిలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లిన ఎంఎల్ఎ మేకపాటి జగనన్న సంక్షేమానికి ప్రతిఒక్కరూ ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్న ఏకైక నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని, అర్హతే ప్రమాణికంగా కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమాన్ని అందించారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మే13న జరిగే పోలింగ్లో అందరూ పాల్గొని ఎంఎల్ఎ, ఎంపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్‌మోహన్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని, రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు, అన్ని నియోజక వర్గాలు ప్రజల అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు చేపట్టారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఉన్న ఊరిలోనే ప్రజలకు పారదర్శ కంగా ప్రభుత్వ సేవలు అందేలా చేయడంతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేశారన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే సంక్షేమ పథకాలను అందించారన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల 10 నెలల కాలంలో సంక్షేమం, అభివృద్ధే అజెండాగా పాలన సాగించారని, మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సచివాలయ వ్యవస్థతో సాకారం చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పిల్లలు ఉన్నత చదవులు చదివేలా అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, విదేశీ విద్య పథకాలను అందిస్తున్నారన్నారు. వైఎస్ఆర్ వెల్నెస్ సెంటర్స్ లాంటి కార్యక్రమాలతో ప్రతి కుటుంబాన్ని ఆనందంలో ఉంచారన్నారు. 99శాతం హామీలు చేసిన జగనన్నకే మళ్లీ ప్రజలందరూ కలసి పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాచాల గీత, వైసిపి నాయకులు రాచాల శ్రీనివాసులు యాదవ్, మాజీ కన్వీనర్ శ్రీనివాస్ నాయుడు, ఐటి వింగ్ ఇన్‌ఛార్జి గొడ్డేటి వెంకటసుబ్బారెడ్డి, సిరిపిరి భాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు ఖాన్ సావలి, వెంకటరెడ్డి, కాశిరెడ్డి, ముట్టుకుందు లక్ష్మిరెడ్డి, రవీంద్రబాబు, నారాయణస్వామి రామకృష్ణారెడ్డి కొండారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగనపల్లి ప్రచారంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

'ఇండియా ఫోరమ్'

అభ్యర్థుల గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఐ, కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ, విసికె పార్టీలు బలపరిచిన నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న నగర అసెంబ్లీ సిపిఎం అభ్యర్థి మూలం.రమేష్, పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కే.రాజులను గెలిపించాలని కోరుతూ నెల్లూరు నగరంలోని కోటమిట్ట, జెండా వీధి పలు ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం కోటమిట్ట జెండా వీధి ప్రాంతాల్లో సిపిఎం కార్యకర్తలు కర పత్రాలు పంపిణీ చేస్తూ ఇండియా ఫోరమ్ అభ్యర్థులను గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, నాయకులు రెహనా బేగం, వామపక్ష నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.39, 40వ డివిజన్లలో 2 దళాలు 25 మంది పాల్గొన్నారు. పెద్ద బ్రాహ్మణ వీధి, కట్లలదొడ్డి సెంటర్, బెస్త పాలెం, రాజా వారి వీధి, అలంకార్ సెంటర్‌లో 42వ డివిజన్‌లో ఉత్తల కృష్ణయ్య తదితరులు ప్రచారం చేశారు.చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మస్తాన్ భాస్కరయ్య ఆధ్వర్యంలో జనార్ధనరెడ్డి కాలనీ, వెంకటేశ్వర పురం, శెట్టిగుంటరోడ్డు, పప్పుల వీధి, తడికల బజార్ సెంటర్ తదితర ప్రాంతాల్లో నాయకులు రాష్ట్ర నాయకులు గుంజి దయాకర్, సతీష్ ప్రచారం నిర్వహించారు.

ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం సిటీ అభ్యర్థి మూలం రమేష్

22న 'ఆనం' నామినేషన్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గం ప్రజలందరి ఆశీస్సులతో 22న టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు, ఈ కార్యక్రమం టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి తెలియజేశారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ ఎంఎల్ఎ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ కేక్ కట్ చేశారు. అనంతరం ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22వ తేదీ ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో 10.06 నిముషాలకు నామినేషన్ పత్రం మీద సంతకం నామినేషన్ పత్రంపై సంతకం చేస్తారన్నారు. 12.22 నిముషాలకు నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఇస్తామని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఆర్‌డిఒ కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. అదేవిధంగా 21వ తేదీ నెల్లూరు జిల్లా ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు కలెక్టరేట్‌లో పార్లమెంటు స్థానానికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం ఎఎస్‌పేట సర్పంచ్ జిలాని భాషా, ఎంపిటిసి షఫీర్ వీరితోపాటు 50 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలో చేరారు. ఆనం రామనారాయణ రెడ్డి, కొమ్మి లక్ష్మయ్య నాయుడు పార్టీ కండువా కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆనం రంగ మయూర్ రెడ్డి, తాళ్లూరు గిరినాయుడు, తుమ్మల చంద్రారెడ్డి, చల్లా రవికుమార్ రెడ్డి, పులిమి శైలజరెడ్డి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, సూరా భాస్కర్ రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆనం రామనారాయణరెడ్డి

టిడిపిలోకి వైసిపి ఎంపిటిసి

ప్రజాశక్తి-ఉదయగిరి

టిడిపి జిల్లా పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో ఉదయగిరి బిట్ -3 ఎంపిటిసి మిట్ట శాంతి, రామయ్య లక్ష్మయ్య టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి సూచనలతో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. శనివారం వింజమూరు మండలంలోని టిడిపి కార్యాలయంలో ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ చేతుల మీదుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మిట్ట బ్రదర్స్ మాట్లాడుతూ మెట్ట ప్రాంతానికి వచ్చిన సేవ దైవమూర్తులైన అలాంటి వారి గెలుపునకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ముఖ్యంగా ఉదయగిరిలో ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అఖండ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి మెట్ట ప్రాంతంలో సేవ చేసేందుకు దేవుడు తనకు ఇచ్చిన వరమని ఇంకా మరెన్ని సేవా కార్యక్రమాలు మెట్టప్రాంతం అభివృద్ధి చేసేందుకు మీ అమూల్యమైన ఓటు ఎంపి అభ్యర్థి నైన తనకు, ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌కు ఓటు వేసి అఖండ మెజార్టీ గెలిపించాలన్నారు. ఇక్కడ తమ గెలుపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయం తథ్యమన్నారు. రామయ్య, లక్ష్మయ్యలు ఉదయగిరి ప్రాంతానికి ఎటువంటి సమస్యలొచ్చినా తమ వద్దకు వచ్చిన వెంటనే సమస్య పరిష్కరించేందుకు వారికి సహకరిస్తామని ప్రజలందరూ కూడా వారి సమస్యలు చెప్పుకోవాలన్నారు. ముందుగా మన్నేటి వెంకటరెడ్డి నేతృత్వంలో ఉదయగిరి నుండి 26వాహనాలతో భారీగా ర్యాలీగా 700 మంది జన సమూహంతో పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచలబాబు యాదవ్, మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, వింజమూరు ఎంపిపి ఐ మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ఎం వెంకటరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, కలిగిరి మండల కన్వీనర్ బొజ్జం వెంకటకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, ఎల్ సి రమణారెడ్డి, గొడుగువెంట ఓబుల్ రెడ్డి, గూడూరు వెంకటేశ్వర్లు రావు, ఓబులాపురం ప్రసన్న కుమార్, పూసల వెంగనాయుడు, వరిగొండ సుబ్బారెడ్డి, కొండాపురం మండల కన్వీనర్ మామిళ్లపల్లి ఓంకారం, వింజమూరు జనసేన అధ్యక్షులు బండారు సత్యనారాయణ, జనసేన ఇన్‌ఛార్జి కొట్టే వెంకటేశ్వర్లు, బిజెపి ఇన్‌ఛార్జి కదిరి రంగారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న టిడిపి అభ్యర్థులు వేమిరెడ్డి, కాకర్ల

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-జలదంకి: ఉదయగిరి నియోజకవర్గం వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డిలకు చామదల వైసిపి నాయకులు ఒంటేరు పెద్ద లక్ష్మీనరసారెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలోని ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శనివారం చామదల ఆదిరెడ్డి పాలెం, వేణుగోపాలపురం, నెహ్రూ నగర్ కాలనీ, అప్పారావు తోట, టెంకవారిపాలెంలో వైసిపి విజయ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వైసిపితోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు. ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతలు ప్రజల వద్దకు వస్తారని, ప్రలోభాలకు గురి చేస్తారని, వారిని నమ్మి ఓటు వేస్తే జన్మభూమి కమిటీలతో మళ్లీ ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. టిడిపి నేతల మాటలను నమ్మి మోసపోవద్దు రాజగోపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంఎల్ఎ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయి రెడ్డిలను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కు మదన్మోహన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, నెల్లూరు జిల్లా రైతు విభాగ అధ్యక్షులు రావిప్రసాద్ నాయుడు, దేవరపల్లి రఘురాం రెడ్డి, ఎంపిటిసిలు పసుపులేటి అమరావతి, దేవరపల్లి విజయ్ రెడ్డి, సర్పంచులు పలుకురి సీతారామమ్మ, తమ్మినేని సతీష్ బాబు, బోడి మల్ల కృష్ణారెడ్డి, నాయకులు వేలమూరి చైతన్యకుమార్ రెడ్డి, హరిబాబు రెడ్డి, గుమ్మిడి రమేష్, కాకాని మహదేవయ్య, సురే శేషారెడ్డి, గుమ్మలంపాటి కళ్యాణ్, ఎరుకుల రెడ్డి, గోసు మధు, డేగ సురేష్ గ్రామంలోని ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మేకపాటి, కాటంరెడ్డి

మోసపూరిత మాటలు నమ్మొద్దు..

ప్రజాశక్తి-కావలి రూరల్

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మోసపూరిత మాటలను ప్రజలెవరూ నమ్మవద్దని, ఇచ్చిన హామీలను నెరవేర్చే వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కావలి వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం మండల పరిధిలోని తుమ్మలపెంట పంచాయతీ కొత్తసత్రం, పెద్ద రాముడు పాలెం, చిన్న రాముడు పాలెం, కరేటివారిపాలెం, తుమ్మలపెంట గ్రామాల్లో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సంపాదన కోసం రాజకీయా ల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతోనే రాజకీయ జీవితాన్ని ప్రారంభించానన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటునందించే వ్యక్తులను ఎన్నుకోవాలని పిలుపు నిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే తనను ఎంఎల్ఎగా, విజయసాయిరెడ్డిని ఎంపి అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తుమ్మల పెంట సర్పంచ్ శ్రీనివాసులు, ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, వైసిపి నాయకులు కొమరి రాజు, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, అళహరి చిట్టిబాబు, మాజీ జెడ్‌పిటిసి కందుల శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎల్ఎ రామిరెడ్డి

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఉదయగిరి

స్థానిక పట్టణంలోని ఎంఎల్ఎ మేకపాటి క్యాంప్ కార్యాలయం ఆవరణంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శాంతికుమారి ఆధ్వర్యంలో టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షతన ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, జనసేన, బిజెపి బలపరిచిన నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్నివిధాల దివాలా తీయించారని విమర్శించారు. ఉదయగిరి ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తే స్థానికులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతారన్నారు. తమ ప్రభుత్వం వస్తే ఉదయగిరిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రతి నాయకుడు గ్రామాల్లో బడుగు బలహీన వర్గాల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించాలని నాయకులను కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్‌లను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ఇంతగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు భారీగా చేయలేదని, ఉదయగిరిలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి శాంతి కుమారి చేయడం సంతోషదాయకమని ఆమెను అభినందించారు. మొదటిగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు ఎన్‌టిఆర్ అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్‌లను మేకపాటి దంపతులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ ఖంభం విజయరామిరెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచల బాబు యాదవ్, మండల కన్వీనర్ బయన్న, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, ఎస్‌సి ఎస్‌టి నాయకులు కాకి శ్రీనివాసులు, ఓబులాపురం ప్రసన్న, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేక్ కట్‌చేస్తున్న టిడిపి అభ్యర్థులు

కందుకూరులో రాజకీయ వలసలు

- కప్పల తక్కెడ తూకాన్ని తలపిస్తున్న వైనం
- అభ్యర్థులకు తడిసి మోపెడవుతున్న ఖర్చులు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు శాసనసభ నియోజకవర్గంలో రాజకీయ వలసలు కప్పల తక్కెడ తూకాన్ని తలపిస్తున్నాయి. ఒక క్షణంలో ఇక్కడ ఉంటే మరో క్షణంలో అవతల వైపు దూకే మనస్తత్వం ఉన్న కప్పలను తూకం వేయడం కష్ట సాధ్యం. ఈ నియోజకవర్గంలోనూ రాజకీయ వలసలు అలాగే క్షణానికి క్షణానికి మారుతున్నాయి. నియోజకవర్గ వైసిపి, టిడిపిల మధ్య ఇలాంటి రాజకీయాలే ఇప్పుడు నడుస్తున్నాయి. ఈ పూట వైసిపిలో చేరిన కొందరు మరో పూటకి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. ఉదయం పూట టిడిపి కండువా కప్పుకున్న కొందరు సాయంత్రం వేళకు వైసిపి తీర్థం పుచ్చుకుంటున్నారు. రెండు పార్టీల నాయకులకి ఈ తక్కెడ వలసల గురించి తెలియకపోలేదు. కాకపోతే ఆ పార్టీ వారు మా పార్టీలోకి వచ్చారని చెప్పుకోవడానికి మాత్రమే వీరు, ఈ పార్టీ వారు తమ పార్టీలోకి వచ్చారని ప్రచారం చేసుకోవడానికి వారు చెప్పుకోవడానికి కప్పల తక్కెడ రాజకీయాన్ని స్వాగతిస్తున్నారు. కొన్నిచోట్ల అయితే తమ పార్టీ వారికే కొత్తగా కండువాలు కప్పి ఆ పార్టీ నుంచి తమ పార్టీలోకి వచ్చారని చెప్పుకుంటున్నారు. రెండు పార్టీల స్థానిక నాయకులు ఇలాంటి రాజకీయాన్ని తమ సొంత బలంగా చూపించుకోవడానికి వాడుకుంటున్నారు.. తమ పార్టీ వారి కే కొత్తగా కండువాలు కప్పి రాజకీయం రెండు పార్టీల స్థానిక నాయకులకు ఆదాయ వనరుగా కూడా మారింది. జనాన్ని పార్టీ కార్యాలయాల వద్దకు తీసుకురావడానికి ఖర్చుల పేరట అభ్యర్థుల నుంచి దండిగా డబ్బులు గుంజుతున్నారు. కేవలం వాహనాల ఖర్చులకే కాక జనానికి మందు ,విందుల పేరట అభ్యర్థుల నుంచి డబ్బు లాగుతున్నారు. కందుకూరు పట్టణంలో అయితే ఓ ప్రధాన పార్టీ నేత ఎన్నికల ప్రచార ఖర్చు పేరిట రోజుకి రూ. 60 వేలు అభ్యర్థి నుంచి గుంజుతున్నాడని తెలిసింది. రెండు వారాలుగా పట్టణంలో పార్టీ ప్రచార కార్యక్రమానికి సారధ్యం వహిస్తున్న ఆ నాయకుడు ఇంటింటి ప్రచారంలో పూలు, పూలదండలు ,ఆకాశ చువ్వలు కొనుగోలు పేరిట ఈ మొత్తాన్ని గుంజుతున్నాడు. ఆయా వార్డుల్లో తమ అభ్యర్థికి ప్రజలు పూలు చల్లి పూలదండలు వేశారని చెప్పుకోవడానికి ఆ నేత కొద్ది మొత్తంలో పూలు పూలదండలు కొనుగోలు చేసి తమ అనుచరులకు ఇస్తున్నాడు. వాటన్నింటిని కలిపి పట్టుమని రూ.10వేలు ఖర్చు కాకపోయినప్పటికీ రూ.60వేలు అభ్యర్థికి లెక్కలు చెబుతున్నాడు. ఇంత ఖర్చు కాదని తెలిసినప్పటికీ ఎన్నికలు దగ్గర పడటంతో కాదంటే ఆ స్థానిక నేత ఎక్కడ అలకపానుపు ఎక్కుతాడోనని ఆ ఆగ్రహాన్ని పెదవుల వెనక దాచుకొని ఆ మొత్తాన్ని చెల్లిస్తున్నారని తెలిసింది.

3వ రోజున రెండు నామినేషన్లు

ప్రజాశక్తి - కావలి

కావలి నియోజకవర్గంలో శనివారం 2 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి, కావలి ఆర్.డి.ఒ. వి.కె.శీనానాయక్ తెలిపారు. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగాసబ్బెల విజయ భాస్కర్ రావు, రాచూరు వెంకట సుబ్బారావు స్వతంత్ర అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కాగా గురువారం నామినేషన్ వేసిన బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి గుంజి వెంకటేశ్వర్లు శనివారం తన 2వ సెట్ నామినేషన్‌ను అందజేశారు.

ఆర్‌డిఒకు పత్రాలు అందజేస్తున్న పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి విజయభాస్కర్ రావు

బిఎస్‌పి అభ్యర్థి నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థిగా బహుజన సమాజ్ వాది పార్టీ తరఫున కాకుటూరి పుష్పాంజలి శనివారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్‌కు కలిగిరి మండలం కృష్ణారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిఎస్‌పి అభ్యర్థి కాకుటూరు పుష్పాంజలి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బహుజనల అభివృద్ధి సంక్షేమం కోసం పార్టీ పనిచేస్తుందని అదేవిధంగా మెట్టప్రాంత అభివృద్ధి కోసం ఈ ప్రాంత బహుజనల కోసం ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే బిఎస్‌పి పేద మధ్యతరగతి ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు.

పత్రాలు అందజేస్తున్న పుష్పాంజలి

ప్రజాక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఉదయగిరిలో వైసీపీ ఖాళీ అవుతోంది. చేరికల పరంపర ఇలానే కొనసాగితే.. పోలింగ్ రోజు వైసిపికి కనీసం బూత్ ఏజెంట్లు కూడా దొరికే పరిస్థితి ఉండదని నెల్లూరు ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వింజమూరు నుంచి ఇంత భారీ సంఖ్యలో పార్టీలో చేరికలు జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. వచ్చేది కూటమి ప్రభుత్వమేనని ప్రజలకు అర్థమైంది కాబట్టే.. వైసిపి జెండాలు పక్కన పడేసి సైకిలెక్కుతున్నారన్నారు. విపిఆర్ సెటైరిక్ కామెంట్ చేశారు. పార్టీలో చేరినవారికి తగిన ప్రాధాన్యతనిస్తామన్నారు. కొత్త పాత అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మూడు పార్టీల నాయకులు పరస్పర సమన్వయం పని చేయాలని మిత్రపక్ష కూటమి నేతలకు హితబోధ చేశారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులున్నా.. తమ దృష్టికి తీసుకురండి. నేను, కాకర్ల సురేష్ మీకు అండగా ఉంటామన్నారు. ఇక మన అంతిమ లక్ష్యం చంద్రబాబు నాయుడును సిఎంగా చేసుకోవడమేనని క్యాడర్లో జోష్ నింపారు. ప్రతి ఒక్కరూ సూపర్ -6 పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. చంద్రబాబు సిఎం అయితే ఈ రాష్ట్రానికి జరిగే ప్రయోజనాలను ఇల్లిల్లూ తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. కాకర్ల సురేష్ ను ఎమ్మెల్యేగా, తనను ఎంపిగా గెలిపించండి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయించి ఈ ప్రాంతానికి సాగు, తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. నడికుడి, శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేయించడంతో పాటు కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీని తీసుకువచ్చి ఉదయగిరి ప్రాంతానికి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేసి పార్టీని గెలిపించుకోవాలని సూచించారు.

పార్టీలో చేరిన వారితో విపిఆర్, కాకర్ల

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14నుండి 20వరకు ఏడు రోజులు ఘనంగా నిర్వహించి శనివారం ముగించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రం ఎస్ఐ వి.జాషువా మాట్లాడుతూ వేసవిలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటిని ఎలా నివారించాలో తెలియజేశారు. ప్రజలకు అగ్నిమాపక పరికరాలను పరిచయం చేస్తూ వాటిని ఎలా ఉపయోగిస్తారో వివరించారు. విరివిగా వాడుతున్న ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ప్రమాదాలు జరిగినట్లయితే అగ్నిమాపక సిబ్బంది కోసం ఎదురుచూడకుండా ఎలా అదుపులోకి తీసుకు రావాలో ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. అగ్ని ప్రమాదాలకు సంబంధించి కరపత్రాలు పంపిణీ చేశారు.

అభివృద్ధి, సంక్షేమం అమలు

ప్రజాశక్తి-సీతారామపురం

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు అభివృద్ధి సంక్షేమం రెండూ అమలవుతాయని మాజీ జెడ్‌పిటిసి కలివేల జ్యోతి, సీతారామపురం సర్పంచ్ కొడవటి కంటి భాగ్యమ్మ పేర్కొన్నారు. శనివారం వారు మండలంలోని నెమళ్లదిన్నె పంచాయతీలో టిడిపి అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను పంచుతూ టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌లకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యమని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్ కలయికతో ఉదయగిరి నియోజకవర్గ ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి నేలటూరి సారమ్మ, మాజీ ఎంపిటి నేలటూరి అబ్రహం, జిల్లా ఎస్‌సిసెల్ నాయకులు అబ్రహం, స్థానిక నాయకులు ఇజ్రాయిల్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో 30 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-కావలి

కావలి మండలం రాజువారి చింతలపాలెం ఎస్‌సి కాలనీకి చెందిన ఆరుమళ్ల చిన మాలకొండయ్య ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. శనివారం కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీరికి టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ కావ్య క్రిష్ణారెడ్డి మంచితనం, సేవా భావం, అభివృద్ధి చేయాలన్న తపన చూసి ఆయనపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం సంగంకు చెందిన గంధం నాగేశ్వరరావు (భరత్) ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. శనివారం కావలి టిడిపి కార్యాలయంలో శివకుమార్, పులి సుధాకర్, పులి రమేష్, నారాయణ ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమంలో వీరికి టిడిపి ఎన్ డిఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో తమ బతుకులు మారలేదని, తమ గిరిజనుల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. చంద్రబాబు వస్తేనే గిరిజనుల బతుకులు మారుతాయని నమ్మి, కావ్య క్రిష్ణారెడ్డి మంచితనం, సేవా భావం విని తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు.

వైసిపిలోకి పలువురు చేరిక

ప్రజాశక్తి-జలదంకి : బ్రాహ్మణక్రాక పంచాయతీ పరిధిలోని బ్రాహ్మణక్రాక గ్రామంలో టిడిపి నుంచి వైసిపిలోకి పలువురు చేరారు. కాకర్ల అనుచరులు వేలమూరి ఉమామహేశ్వర రెడ్డి, టిడిపికి చెందిన వాకా సుబ్బారెడ్డి, ద్రోణాదుల రవీంద్రారెడ్డి, చింతం వెంకారెడ్డి రెడ్డి, సూరి సుధాకర్ రెడ్డి, తదితరులు విష్ణువర్ధన్ రెడ్డి మేకపాటి రాజగోపాల్ రెడ్డి లా చేతుల మీదగా వైసిపి కండువాలు కప్పుకున్నారు. ఈ చేరికలు మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో చిలకలమర్రి గ్రామానికి చెందిన మండల బిజెపి ప్రధాన కార్యదర్శి దొమ్మరాజు నరేంద్ర రాజు, 30 కుటుంబాలు ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి, ప్రస్తుత శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో శనివారం నెల్లూరులో మేకపాటి కార్యాలయంలో వైకాపా కండువా కప్పి ఆహ్వానించారు. మండల సచివాలయ కోఆర్డినేటర్ అక్కల రెడ్డి అంకిరెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ, నాయకులు అక్కలరెడ్డి రాజశేఖర్ రెడ్డి, పాలెం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

పొగాకు వేలం కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు

మాట్లాడుతున్న బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్

మండలంలోని డి.సి.పల్లి పొగాకు బోర్డును, పొగాకు వేలం ప్రక్రియను శనివారం బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ పరిశీలించి, పొగాకు రైతులతో సమావేశమ య్యారు. అనంతరం పొగాకు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పొగాకు రైతులు మాట్లాడుతూ ఇంత వరకు రెండవ నంబర్ పొగాకు, మొద్దు పచ్చులు కొనుగోలు చేశారని, ఇప్పుడు కొనుగోలు చేయడం లేదన్నారు. ఈ ఏడాది వర్షాలు లేకపోవటం వల్ల ఎక్కువగా రెండో నెంబర్, పచ్చులు ఎక్కువగా వచ్చాయని తెలిపారు. అనంతరం బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 30 మిలియన్ కిలోల పొగాకు అమ్మటం జరిగిందని, వీటిలో 80 శాతం లోగ్రేడ్ పొగాకును అమ్మేమని, రైతులు అన్ని రకాల పొగాకు తెచ్చుకొని అమ్ముకుంటే మంచి ధరలు వస్తాయని, లోగ్రేడ్ మాత్రమే తీసుకురావటం వల్ల పొగాకు అమ్మకాలలో సమస్య వస్తుందన్నారు. ప్రతి రైతు అన్ని రకాల పొగాకును వేలానికి తీసుకురావడం వల్ల మంచి ధరలు వచ్చే అవకాశం ఉందని, పొగాకు బోర్డు పొగాకు కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్నామని అన్ని రకాల పొగాకుకు మంచి ధరలు వచ్చేలా చూస్తామన్నారు. వచ్చే ఏడాది పంట కాలానికి పొగాకు ఎక్కువగా పొగాకు పండించకుండా పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకు పండించటం వల్ల పొగాకు రైతులుకు మంచి లాభాలు వచ్చే అవకాశం ఉందన్నారు. పొగాకు పంట పండించే రైతులు ఖర్చు వీలైనంత తగ్గించుకోవాలని, బ్యారన్లు, పొలం కౌలు అధికంగా చెల్లించడం వల్ల నష్టాలు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి అధిక దిగుబడి నాణ్యమైన పొగాకును పండించాలని, పొగాకు బోర్డు పొగాకు రైతుల సంక్షేమం కోసం కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటుందని తెలియచేశారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి జి.రాజశేఖర్, పొగాకు రైతులు, పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

హోమ్ ఓటింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని పాతాళపల్లి, ముస్తాపురం గ్రామాలలో శనివారం సెక్టార్ అధికారి పెద్దిరాజు హోమ్ ఓటింగ్ దరఖాస్తులను అందజేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఫారం12(డి) అందజేసి వివరాలు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి ఉదయగిరి ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి పవన్ పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన రామ్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి-వెంకటాచలం

ముత్తుకూరుకు చెందిన సీనియర్ నాయకుడు ఈదూరు రామ్మోహన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో వైసీపీ నుంచి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. కార్యక్రమంలో కుమారుడు ప్రదీప్ రెడ్డి, తోటపల్లి గూడూరు మండలం ఈదూరుకు చెందిన మోచెర్ల మధు, తదితరులు పార్టీలో చేరారు.

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని బండారుపల్లి గ్రామంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపి విజయసాయి రెడ్డికి మద్దతుగా శనివారం రూరల్ వైసిపి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం ఇవాళ అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారంటే మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే కారణమని, ఈరోజు దేశంలోని మిగతా రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీసుకొచ్చే స్థాయికి మన రాష్ట్రాన్ని తీసుకెళ్లిన జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు ప్రసన్నలక్ష్మి, జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర నాయుడు, మండల పరిషత్ వైస్‌చైర్మన్ ప్రమీల, సొసైటీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సర్పంచులు సతీష్ నాయుడు, వెంకటేశ్వర్లు, మహిళా నాయకులు తోడేటి భాగమ్మ, వైసిపి నాయకులు గడ్డం శ్రీనువాసులు రెడ్డి, మాజీ సొసైటి చైర్మన్ లక్ష్మణ్ రెడ్డి,రమేష్ నాయుడు, బాబుల్ రెడ్డి ,జనార్ధన్ రెడ్డి, గ్రామ వైస్సార్ సిపి నాయకులు వెంకటల్ రెడ్డి, సుబ్బారెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, సారథి, ప్రభాకర్, వసంత, సుబ్రమణ్యం, సుధాకర్ రెడ్డి, కోనేపల్లి రామ్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎంఎల్‌ఎ సమక్షంలో వైసిపిలో చేరిన నాయకులు

ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షం లో అనంతసాగరం మండలం టిడిపి, బిజెపి నాయకులు వైసిపిలో చేరారు. నెల్లూరులోని మేకపాటి నివాసంలో శనివారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని చిలకలమర్రి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వైసిపిలో చేరగా బిజెపి నాయకులు దొమ్మరాజు నరేంద్ర రాజు ఆధ్వర్యంలో 25 కుటుంబాలకు చెందిన వారు వైసిపిలో చేరారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ మాబుమస్తాన్ తమ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైసిపిలో చేరారు. వీరందరికి ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. షేక్ మాబుమస్తాన్ మాట్లాడుతూ అనంతసాగరం మండలంలో జనసేన పార్టీ ఖాళీ అయిందని, మేకపాటి విక్రమ్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా కృషి చేస్తామన్నారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అందరికీ సంక్షేమ పాలన అందిస్తున్న జగన్ననకే ప్రజలందరి మద్దతు ఉందని, 2014లో కూటమిగా వచ్చి ప్రజలను మోసం చేశారని, మళ్లీ పదేళ్ల తరువాత కూటమిగా వస్తూ ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమవుతున్నారని, ఇలాంటి వారివెంట నడిచేందుకు నాయకులు సైతం విముఖత చూపిస్తూ తమవెంట నడిచేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమాన్ని అందించిన జగనన్న సారథ్యంలో పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి తప్పక విజయం సాధిస్తారని, 175కు 175 స్థానాల్లో తప్పక విజయం సాధిస్తామన్నారు.

చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-సంగం : స్థానిక బస్టాండ్ సెంటర్లో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా నినాదాలు చేసుకుంటూ బస్టాండ్ సెంటర్‌కి చేరుకుని బాణసంచా కాల్చి.. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం రావడం ఖాయమని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవడం తథ్యమన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ కష్టపడి టిడిపి ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి నేతలు కర్నాటి ఆంజనేయులు రెడ్డి, కాలం బుజ్జిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్, టిడిపి నాయకులు కర్నాటి రవీంద్రా రెడ్డి, బాణా శ్రీనివాసులు రెడ్డి, షేక్ బాబు, మెట్టుకూరు విజయకృష్ణా రెడ్డి, మాఘం గిరి బాబు, శ్రీహరి నాయుడు, ముత్తహార్, సుదర్శన్, వీర్ల కృష్ణ, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల పరిధిలోని పాత అల్లంపాడు, కొత్త అల్లంపాడు గ్రామాలలో వైసిపి మండల యువత అధ్యక్షులు చంద్ర.నారాయణ స్వామి, స్థానిక నాయకులు వెంగళరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పేదప్రజల అభివృద్ధే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలను అందించారన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఆత్మకూరు శాసనసభ అభ్యర్థి మేకపాటి.విక్రమ్ రెడ్డి ని, నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి వేణుంబాక. విజయసాయి రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానిక నాయకులు నల్లబోతుల.చిరంజీవి, నాగ రాజు, ఎస్.కె.లాలు, పద్మారావు యువ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలోని బట్రకాగొల్లు, నార్త్ అములూరు, బీరమగుంట, సింగపేటలో రాబోయే ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తన ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ రాబోయే ఎన్నికల్లో టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు, వేమిరెడ్డి కోటరెడ్డి, బీద గిరి, బండి శ్రీనివాసులు ఊటు శ్రీకాంత్, కృష్ణ చైతన్య, కావలి జగన్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని పడమటి కంభంపాడు గ్రామంలో శనివారం మాజీ ఎంపిటిసి, తెలుగుదేశం నాయకులు మద్దిబోయిన లక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు అధికారంలో రాగానే ఆరు పథకాలను అమలు చేస్తారని ప్రజలకు వివరించారు. మే 13వ తేదిన జరిగే ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కత్తి లావణ్య, నాయకులు కత్తి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జగన్నాథరావుపేట పరిసర ప్రాంతాలలో టిడిపి నేతలు శనివారం ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు. గత ఐదేళ్ల పాలనలో జరిగిన అరాచక పాలనను ప్రజలకు వివరిస్తూ.. టిడిపి గెలుపు కోసం సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి 4 వార్డు ఇన్‌ఛార్జి దాసరి మధుసూదన రావు, 128, 130, బిఎల్‌ఎలు కాపా వెంకటసుబ్బయ్య, మునగాల వెంకటరమణ, దాసరి బాలకృష్ణ, రాకేష్, గౌస్, దేవరాయపల్లి ధనుంజయ పాల్గొన్నారు.

లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-సీతారామపురం

వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉంటేనే ప్రతి సంక్షేమ పథకం లబ్ధిదారుడి ఇంటి వద్దకే చేరుతుందని రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి సి అల్లూరు రాజు పేర్కొన్నారు. శనివారం ఆయన సీతారామపురంలోని ఎస్‌టి కాలనీలో జగనన్న భరోసా రాజన్న గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, ఉదయగిరి ఎంఎల్‌ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని, నెల్లూరు ఎంపిగా వేణుబాక విజయసాయిరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించి, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆదరించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం యథావిధిగా కొనసాగుతూ వాటి లబ్ధి నేరుగా ప్రజల వద్దకే చేరాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావాలని అందుకోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉండాలన్నారు. రాష్ట్రం మొత్తం జగనన్న నినాదంతో హోరెత్తుతూ జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవడానికి ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ బాలినేని మాబయ్య, జిల్లా వైసిపి యూత్ జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దుకృష్ణమరాజు, మండల వైసిపి యూత్ అధ్యక్షుడు కనుమర్లపూడి పవన్‌కుమార్, స్థానిక నాయకులు కప్ప ప్రదీప్, పిడుగు నవీన్, పిడతల ప్రభాకర్, మంకెన శ్రీనివాసులు, హజరత్, శ్రీహరి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

రెండు లారీలు ఢీ

- డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు : నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై నందవరం చెరువు కట్ట సమీపంలో రెండు లారీలు ఢీకొన్న ఘటన శనివారం చోటుచేసుకుంది. కృష్ణపట్నం పోర్టు నుండి బొగ్గులోడుతో బళ్లారి వెళుతున్న లారీ అక్రమంగా కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న మినీ లారీ ఢీకొన్నాయి. కోళ్ల వ్యర్థాలు రోడ్డుపై చెల్లా చెదురుగా పడటం వల్ల దుర్గాసన వెదజల్లుతుండడంతో ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి కూలీలతో పక్కకు తొలగించి నీళ్లతో కడిగించి బ్లీచింగ్ చల్లారు. బొగ్గు లారీ క్యాబిన్లో డ్రైవర్ ఇరుక్కుపోయి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా జెసిబి సహాయంతో అతి కష్టం మీద బయటకు తీసి 108 వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. డ్రైవర్ చికిత్స పొందుతూ మృతి చెందారు. మినీ లారీలో ఉన్న డ్రైవర్ క్లీనర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి..

-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ

కాలువ పూడిక తీత పనులను పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నగర వ్యాప్తంగా ఉన్న వాణిజ్య సముదాయ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు నగర పాలక సంస్థ నిర్దేశించిన ప్రమాణాల ఆచరణను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రతిరోజూ స్పెషల్ డ్రైవ్‌గా తనిఖీలు చేపట్టనున్నామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ పేర్కొన్నారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక భగత్ సింగ్ కాలనీ, అలీ నగర్, హరనాథ పురం, ట్రంక్ రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న డ్రెయిను కాలువల పూడికతీత పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమర్షియల్ ప్రాంతాల్లోని అన్ని దుకాణాలు, షాపులు, అంగళ్ళ వద్ద తప్పనిసరిగా డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకుని ప్రజలు వినియోగించేలా అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో మేస్త్రీలు, కార్మికులను ప్రత్యేక బృందాలుగా నియమించి, 3 షిఫ్టులలో అన్ని డివిజనుల్లోని కమర్షియల్ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టనున్నామని తెలిపారు. పారిశుధ్య నిర్వహణకు నిర్దేశించిన ప్రమాణాలను ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘించిన వారికి జరిమానాలు తప్పవని హెచ్చరించారు. స్వచ్ఛ నెల్లూరు సాకారానికి ప్రజలంతా సహకరించాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను వేయరాదని సూచించారు. చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

ఎన్నికల వ్యయ పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు ఆర్ఓ, ఎన్నికల ఖర్చులకు సంబంధించిన కార్యాలయాన్ని శనివారం ఎన్నికల వ్యయ పరిశీలకులు కంచన్నామ్ మీనా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు సంబంధించిన ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు పారదర్శకంగా నమోదు చేసేలా తగు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థుల జమ ఖర్చులు లెక్కించేందుకు సంబంధిత ఎక్సెంచర్ అధికారుల పాత్ర ప్రధానంగా ఉంటుందన్నారు. అనంతరం ఆయన ఎన్నికల ఖర్చులకు సంబంధించిన కార్యాలయాన్ని పరిశీలించి అక్కడ ఉన్న అధికారులతో పలు విషయాలను ప్రశ్నించి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, ఈవిఎం నోడల్ అధికారి రమేష్, ఎఇఆర్ఓ, కోవూరు తహశీల్దార్ విజయలక్ష్మి, ఎఇ ఆర్ఓ విడవలూరు తహశీల్దార్ శ్రీనివాసరావు, తదితరులున్నారు.

చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-విడవలూరు

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని ఆ పార్టీ మండల నాయకులు తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగు తమ్ముళ్ల మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు మార్గదర్శకుడు,ముందు తరాలకు ఆదర్శం,నేటి తరం మార్గనిర్దేశకులు నారా చంద్రబాబునాయుడు తిరిగి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆశిస్తూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం గెలుపుకోసం మనం అందరం పనిచేసి గెలిపించడమే బాబు కి మనం ఇచ్చే బహుమతి అని అన్నారు. కార్యక్రమంలో బెజవాడ గోవర్ధన్ రెడ్డి, వంశీ రెడ్డి, సత్యవాలు సత్యం రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా మండలం లోని గంగపట్నం గ్రామంలో టిడిపి కార్యాలయంలో నాయకులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ళ వీరేంద్రచౌదరి విచ్చేశారు. ఈ సందర్భంగా అభిమానుల మధ్య కెట్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. పేదల ప్రభుత్వం మళ్లీ రావాలని కోరారు.

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మెటుకూరు కృష్ణారెడ్డి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు కేకును కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపిటిసి సుజాతమ్మ, నాయకులు మనోజ్ కుమార్ రెడ్డి, శివారెడ్డి, రాజయ్య నాయుడు, చల్ల నర్సారెడ్డి, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొండాపురం

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కొండాపురంలోని టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ ఓంకారం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆ పార్టీ శ్రేణులకు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ పార్టీ కోసం సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. మండలం సాయిపేటలో టిడిపి నాయకుడు సుమన్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేశారు.

కోవూరులో ఒక్క నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-కోవూరు

తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి సంబంధించి మరో నామినేషన్ శనివారం పి. నరేంద్ర కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్‌కు అందజేశారు. శనివారం కేవలం ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు చేశామని తెలిపారు.

150 మద్యం సీసాలు పట్టివేత

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని పూడిపర్తి గ్రామంలో శనివారం టాస్క్ ఫోర్స్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (నెల్లూరు సబ్) ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా 150 మద్యం సీసాలు పట్టుకున్నారు. వీటి విలువ సుమారు రూ.22,950 రూపాయలు చేస్తుందని సెబ్ ఎస్ మల్లికార్జునరావు తెలిపారు. అధికారులకు వచ్చిన సమాచారం మేరకు గ్రామంలోని బట్టిపాటి గురు ప్రసాద్‌కు సంబంధించిన టైలరింగ్ దుకాణంలో రెండు సంచుల్లో మద్యం సీసాలు ఉండగా వాటిని సెబ్ అధికారులు సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. మద్యాన్ని సీజ్ చేసి పట్టుబడిన గురుప్రసాద్ ను అదుపులోకి తీసుకున్నారు. తనిఖీల్లో కానిస్టేబుల్ జి. వెంకటేశ్వర్లు, జై.కోటేశ్వరరావు, వి.వి. సుబ్బయ్య, బి హరినాథ్, పాల్గొన్నారు.

మూడవరోజు నామినేషన్లు నిల్

ప్రజాశక్తి-వెంకటాచలం

సర్వేపల్లి నియోజకవర్గం సంబంధించి మూడో రోజైన శనివారం ఎవరు నామినేషన్లు దాఖలు చేయలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసు తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో ఆర్వో కార్యాలయం ఏర్పాటు చేసి ఉండగా మూడో రోజు నామినేషన్లు ఎవరు వేయలేదని తెలిపారు.

చంద్రబాబు సభకు తరలిన నాయకులు

ప్రజాశక్తి-వెంకటాచలం

పొదలకూరు లోని గేట్ సెంటర్ వద్ద శనివారం మధ్యాహ్నం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రజాగళం సభకు మండలంలోని టిడిపి,జనసేన నేతలు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్, సర్వేపల్లి టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారధ్యంలో జరిగిన సభకు ప్రజలకు నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా వివిధ రకాల వాహనాలలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు వేలాదిగా తరలొచ్చినట్లు పార్టీ మండల అధ్యక్షుడు ఉమ్మడి రాజా యాదవ్, ఉపాధ్యక్షులు చల్ల నాగార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శి వల్లూరు రమేష్ నాయుడు తెలిపారు.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం మండలం నుంచి అధికార పార్టీ నేతలు టీడీపీలోకి వలసలు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నారు. కోవూరు మండలం, లేగుంటపాడులోని వీపీఆర్ అతిథి గృహంలో శనివారం టీడీపీ నాయకులు ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, శివరామకృష్ణారెడ్డి, పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు హరికృష్ణ తదితరుల ఆధ్వర్యంలో 300 మందికి పైగా వివిధ గ్రామాల నుంచి అధికార పార్టీకి గుడ్ బై చెప్పి కోవూరు టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలు, తమపై ఉన్న ప్రత్యేకమైన నమ్మకంతో అధికార పార్టీ నుంచి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని, వారందరికి సముచితస్థానం కల్పిస్తారన్నారు. ప్రస్తుతం పార్టీలో చేరిన వారు ప్రతి ఒక్కరినీ కలుపుకుని టీడీపీ విజయానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతసేపటికీ కోవూరు ఎమ్మెల్యే తమ ఇంటికి రావాలంటే మూడు గేట్లు దాటి రావాలి.. కుక్కలు ఉంటాయని పదే పదే చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు. తాము ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చింది ప్రజలకు సేవ చేసేందుకే గానీ, డబ్బు సంపాదించాలనే ఆలోచనతో కాదన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అవినీతి లేని అభివృద్ధి పథంలో పయనింపజేసేలా తమవంతుగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బుచ్చి మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

పేదల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పేద,బడుగు,బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వైసిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయ సాయిరెడ్డి అన్నారు. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజక వర్గం 6వ డివిజన్ శెట్టిగుంట రోడ్డులో నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయ సాయిరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్ లు ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారం 8,10,15వ డివిజన్ల మీదుగా సాగించారు..ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.ఈ వార్డులలో గత 100 ఏళ్లుగా లీజులో ఉన్న భూములకు సంబంధించి 800కు పైగా కుటుంబాలకు పట్టాలు ఇవ్వడానికి కృషి చేస్తామన్నారు.సిఆర్‌పి డొంక కాలువ వీధి మురుగు కాలువ, రహదారి 8,10 వార్డులను కలుపుతుం దన్నారు. దీని నిర్మాణం పూర్తయితే 100 కుటుంబాలకు మేలు జరుగేలా చూస్తామని తెలిపారు.స్వచ్ఛ రక్షా కార్యక్రమం కింద కామాటి హరిజనవాడలో కమ్యూనిటీ మరుగుదొడ్ల నిర్మాణం చేస్తామని చెప్పారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ఈ వార్డులలో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. 8వ వార్డులో రూ.5 కోట్లతో డ్రెయిన్ల నిర్మాణం (రౌండ్ తూము సమీపంలో) జరిగిం దన్నారు.. నాడు–నేడు కార్యక్రమం కింద బాజీ తోట పాఠశాల అభివృద్ధి చేశామని గుర్తు చేశారు.జగనన్న ఇళ్ల పట్టాల పథకం కింద 615 మందికి పట్టాల పంపిణీ చేశామన్నారు. అదే విధంగా 15వ డివిజన్ ప్రజల కోసం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ట్రాఫిక్ రద్దీ ఉండే ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్ దొంగల కట్టడికి సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు కృషి చెస్తామని తెలిపారు..ఈ వార్డులలో ప్రజల కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు చెస్తామని తెలిపారు.స్టీలు ఫ్యాక్టరీ వీధిలో 400 మీటర్ల పొడవున రోడ్ల నిర్మాణం చెపడతామని హామీ ఇచ్చారు..మినీ బైపాస్ నుంచి బాలాజీ నగర్ ను కలిపేందుకు రహదారుల నిర్మాణానికి కృషి చెస్తామన్నారు.సర్వేపల్లి కాలువకట్ట సుందరీకరణ కోసం అక్కడ ఇళ్ల పట్టాలు పొందిన కుటుంబాలకు రుణాల మంజూరుకు కృషి చెస్తామని తెలిపారు.వాలంటీర్లను మభ్యపెట్టి టిడిపి వైపునకు లాక్కోవడం శోచనీయమని చెప్పారు. వాలంటీర్ల వ్యవస్థను సమూలంగా తొలగించాలన్న ఆలోచన చంద్రబాబుకి వచ్చిందని వివరించారు.వైఎస్ఆర్ సిపి అధికారం కొనసాగితేనే వాలంటీరు వ్యవస్థ కొనసాగుతుందని వివరించారు. వాలంటీరు వ్యవస్థను దెబ్బతీసే కుట్రను తెలుగుదేశం పార్టీ చేసింద న్నారు. మంత్రి నారాయణ నమ్మి టిడిపి వైపు వెళ్లే వాలంటీర్లు మోసపోవడం ఖాయమని హెచ్చరించారు. ప్రచారంలో పార్టీ నాయకులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ముక్కాల ద్వారకనాథ్,కిన్నెర ప్రసాద్, కార్పొరేటర్లు మద్దినేని మస్తానమ్మ, కామాక్షమ్మ, కిన్నెర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం లో వైసిపి పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి

9 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి -నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో మూడో రోజు శనివారం జిల్లావ్యాప్తంగా 9 నామి నేషన్లు దాఖలయ్యాయు. కావలి అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి పిరమిడ్ పార్టీ అభ్యర్థిగా విజయ భాస్కర్ రెడ్డి, రాచూరు వెంకట సుబ్బారావు ఇండిపెండెంట్, రెవల్యనరీ సోషలిస్ట్ పార్టీ అభ్యర్థిగా గోసాల రవి కాంత్ ఒక్కొక్క సెట్టు నామి నేషన్లను, బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా గుంజి వెంకటేశ్వర్లు రెండో సెట్ నామి నేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి శీనా నాయక్ కు అందజేశారు. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా షేక్ అమీర్ అహ్మద్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వికాస్ కు అందించారు. ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి క్రాకుటూరు పుష్పాంజలి బహుజన సమాజ్ పార్టీ తరపున బహుజన సమాజ్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ప్రేమ్ కుమార్ కు అంద జేశారు. కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తరపున ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి సేదు మాధవన్ కు అందించారు.కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా పొడపాటి శివకుమార్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా అక్కిలగుంట ఇషాక్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి విద్యాధరికి అందజేశారు. ఆత్మకూరు, నెల్లూరు రూరల్, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎటువంటి నామినేషన్లు దాఖలు కాలేదు. అలాగే నెల్లూరు పార్లమెంట్ కు కూడా ఎటువంటి నామినేషన్లు దాఖలు కాలేదు. మొత్తం మీద ఈ మూడు రోజుల్లో 23 మంది అభ్యర్థులు 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు, ఇద్దరు అభ్యర్థులు నెల్లూరు పార్లమెంట్ స్థానానికి నామినేషన్ పత్రాలను అందజేశారు. సర్వేపల్లి అసెంబ్లీ నియో జకవర్గానికి ఎవరు నామినేషన్లు దాఖ లు కాలేదని అధికారులు తెలిపారు.

పోతులతో భేటీ అయిన ఇంటూరి నాగేశ్వరరావు

మాజీ ఎంఎల్ఎ 'పోతుల'తో ఇంటూరి భేటి

ప్రజాశక్తి-కందుకూరు : మాజీ శాసనసభ్యులు పోతుల రామారావుని కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి భేటీ అయ్యారు. ఈనెల 23వ తేదీన జరిగే తన నామినేషన్ కార్యక్రమానికి హాజరుకావాలని రామారావుని ఆహ్వానించారు. అందుకు సానుకూలంగా స్పందించిన రామారావు రాబోయే ఎన్నికల సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహాలు, ఇతర విషయాలపై కొన్ని సూచనలు, సలహాలు చేశారు.

మాట్లాడుతున్న ఇండియా బ్లాక్ నాయకులు

22న ఇండియా బ్లాక్ అభ్యర్థి నామినేషన్

ప్రజాశక్తి-కందుకూరు

ఇండియా బ్లాక్‌లోని కాంగ్రెస్ ,సిపిఐ సిపిఎం నేతల ఉమ్మడి సమావేశంశ నివారం జరిగింది .ఈ సమావేశాన్ని ఉద్దేశించి కందుకూరు అసెంబ్లీ కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి సయ్యద్ గౌస్ మొహిద్దిన్ మాట్లాడారు. ఈనెల 22న సోమవారం ఉదయం 9 గంటలకు కందుకూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి పట్టణం భారీ ర్యాలీ జరుగుతుందని అనంతరం సయ్యద్ గౌస్ మోహిద్దీన్ నామినేషన్ వేస్తారని నేతలు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ భాషా , చింతరబోయిన నరేష్, సమన్వయకర్త ,గుడ్లూరు మండల అధ్యక్షులు వి శ్రీనివాసరాజు, సిపిఐ జిల్లా నాయకులు మాలకొండయ్య , సురేష్, సిపిఎం పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు ,ఎస్ఎ గౌస్ ,జి వి కుమార్ పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు

ఇంటూరి రాజేష్ సన్నద్ధం

కరేడులో ప్రచారం చేస్తున్న శివరాం, రాజేష్

ప్రజాశక్తి-కందుకూరు

టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ కందుకూరు నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధమయ్యాడు. రాజేష్ టిడిపి టిక్కెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేసినప్పటికీ రాలేదు. దీంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు మాజీ శాసనసభ్యుడు డాక్టర్ దివి శివరాం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శనివారం శివరాం రాజేష్ ఉలవపాడు మండలం కరేడులో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి ప్రచార వాహనాలను రాజేష్ సిద్ధం చేశారు. ప్రచార వాహనంపై ముద్రించిన ఫోటోలు గురించి ప్రజలు తీవ్రంగా చర్చించు కుంటున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలుస్తానని ప్రచారం చేసుకుంటున్న రాజేష్ వాహ నాలపై స్వర్గీయ నందమూరి తారక రామారావు ఫోటోతో పాటు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఫోటో ఉండడం విశేషం. మరోవైపు మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరామతో పాటు కందుకూరు మాజీ శాసన సభ్యులు పోతుల రామారావు ఫోటోలు కూడా ప్రచార వాహనం ప్లెక్సీలు పై ఉన్నాయి. శివరామైతే బహిరంగంగానే రాజేష్ కు తన మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. పోతుల రామారావు బహిరంగంగా ఎక్కడ కూడ రాజేష్ కు తన మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించలేదు. రాజేష్‌కి ఏమైనా తన ఫోటోను పెట్టుకొని ప్రచారం చేసుకోమని చెప్పారేమో తెలి యాల్సి ఉంది. టిడిపి రెబల్ అభ్యర్థిగా రాజేష్ ఎన్నికల బరిలో నిలవనున్నాడు. ఆయ నకు శివరాం అండగా నిలిచి విజ యానికి కృషి చేస్తారని చెబుతున్నారు.

తెలుగు దేశం నేతలతో ఇంటూరి రాజేష్ ప్రచార వాహనం

మాజీ ఎంపి 'మేకపాటి'పై ఫిర్యాదు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డిపై మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. ఆమె మాట్లాడుతూ ఆత్మకూరు పురపాలక ఛైర్మన్‌గా తాను ఉన్నట్లు తెలిపారు. వైసిపిలో ఉన్న తాను ఆ పార్టీ విధానాలను నచ్చక తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించినట్లు వివరించారు. ఏప్రిల్ 17తేదీన అల్లంపాడు గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో రాజమోహన్‌రెడ్డి తనను కులం పేరు ఎత్తి బహిరంగ సమావేశంలో పదేపదే కించపరిచేలా వ్యక్తిగతంగా దూషించినట్లు తెలిపారు. ఈ విషయం ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలుసుకొని మానసికంగా వేదనకు గురైనట్లు వివరించారు. తనను అవమానపరిచి వ్యక్తిగతంగా దూషించిన మేకపాటి రాజమోహన్ రెడ్డిపై చర్యలు తీసుకొని, తనకు రక్షణ కల్పించాలని ఆమె కోరినట్లు తెలిపారు. ఈ మేరకు ఆమె ఫిర్యాదును నమోదు చేసినట్లు ఎస్ఐ తెలియజేశారు.

పలుచోట్ల చంద్రబాబు జన్మదిన వేడుకలు

లింగసముద్రంలో..

ప్రజాశక్తి - లింగసముద్రం :టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు.శనివారం లింగస ముద్రం లోని మండల పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి,మండల తెలుగు యువత అధ్యక్షులు ఆడపా రంగయ్య, నాయకులు నీలం బ్రహ్మారెడ్డి, నారిబోయిన నారాయణ, పూరిమిట్ల బాల కోటయ్య,దేవకి సుబ్ర హ్మణ్యం, చిరుతోటి బాల కోటయ్య, కండే మాలకొండయ్య, జంపాల కష్ణయ్య, జం పాల శివ, కోనూరి రమణయ్య, నాగిరెడ్డి,కె మహేష్ ఉన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు 74వ జన్మదినం సందర్భంగా టిడిపి నాయకులు ఆధ్వ ర్యంలో స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 74కేజీల కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ముప్పాళ్ళ వెంకట చౌదరి, మాలపాటి వెంకటేశ్వర్లు నాయుడు మాట్లాడుతూ 40యేళ్ల రాజకీయ చరిత్రలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ బీబీజాన్, ఉపసర్పంచ్ చెన్నపనాయుడు, జనసేన మండల కన్వీనర్ ఓరుగంటి ప్రమీల, గంగినేని ప్రసాద్ మద్దిపాటి రవి, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్రిపాడులో..

ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దక్కుతుందని ఆత్మకూరు జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. శనివారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డిని, నెల్లూరు ఎంపి అభ్యర్థిగా వేణుంబాక విజయసాయి రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరుతూ ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, వైసిపి యువ నాయకుడు బొమ్మిరెడ్డి తారక్‌నాథ్ రెడ్డి, వైస్‌చైర్మన్ కోడూరు శ్రావణ్ కుమార్, మాజీ ఎఎంసి చైర్మన్ ఇందూరు వెంకట రమణారెడ్డి, యువ నాయకులు నోటి వినయ్‌కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు కొండా స్వరూపారాణి, పొడమేకల పెంచలయ్య, మహబూబ్ బాషా ఉన్నారు.